





నవభూమి
నల్లగొండ
అనుబంధం
27 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

# మూసి ప్రక్షాళన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 26** భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మూసి ప్రక్షాళన పై నిర్వహించిన ప్రజా చైతన్య యాత్ర ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. వారితోపాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిలాయిపల్లి క్రాస్ రోడ్ నుండి మక్తనంతారం మూసి బ్రిడ్జ్ వరకు ప్రజా చైతన్య యాత్రను ప్రజలు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూసి బ్రిడ్జికి చేరుకొని అనంతరం మూసి కాల్వను వారు పరిశీలించారు. అడుగడుగునా వివిధ కుల వృత్తుల సంబంధించిన వృత్తిదారులతో మూసి కాలుష్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ రంగారెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలతో పాటు కొన్ని వందల గ్రామాలు మూసి కాలుష్య బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే కాలుష్యాన్ని ప్రక్షాళన చేస్తానంటే ప్రతిపక్షాలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం ఎంతవరకు ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలల పాలన పూర్తికాకుండానే 10 ఏళ్లులు పాలన చేసిన నాయకులు నేడు అభివృద్ధి గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో అధికారం రాకముందుకు మూసి ప్రక్షాళన చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పిన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం మూసి ప్రక్షాళన కోసం నడుము కడుతుంటే బూటక ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఇలాంటి మహత్తర కార్యానికి అడ్డుకట్ట వెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడని ఆయన విమర్శించారు. నాడు కాలస్ కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఎలాంటి డీ పీ ఆర్ నిర్మించకుండానే ఎవరిని అడగకుండానే మునిగిపోయిన ప్రాజెక్టు కోసం 1,50,000 వేలకోట్లు ప్రజాధనాన్ని వృధా చేసిన ఘనత కెసిఆర్దని ఆయన ఎద్దేవా చేశారు. అన్ని వేల కోట్లతో హైదరాబాద్ నిఅభివృద్ధి పూర్తిగా చేస్తే మరో ఇస్తాంబుల్ అయ్యేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటలను వక్రీకరిస్తున్నాడని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికే కాలుష్య భరణ పడి ఉండడానికే సాధ్యం కానంత దుర్భరంగా మూసి ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో అందరి సయోధ్యతోనే మూసి ప్రక్షాళన కోసం నడుము కడుతుంటే బూటక మాటలతో ప్రజలను బంబేలు పిలుస్తున్న టిఆర్ఎస్, బిజెపి నాయకులు బూటక ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. నరేంద్ర మోడీ సబర్మతి గొప్పగా చేశాడని గొప్పలు ఇక్కడ చెప్పుకుంటూ ఇక్కడ కాలుష్యాన్ని మాత్రం చేయకుండా అడ్డుకట్టేస్తున్న బిజెపి నాయకులు కూడా మూసి ప్రక్షాళన అడ్డు పడుతున్నారని ఆయన అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులమయం చేసిన మూసి ప్రక్షాళన కోసం విదేశీ కంపెనీల సహాయం కోసం పెట్టుబడి పెట్టే విధంగా ఒప్పించి ప్రక్షాళన కోసం రేవంత్ రెడ్డి సర్కార్ నడుము కొడుతుంటే అడ్డుకట్ట వేయడానికి పడుతున్న టిఆర్ఎస్ బిజెపి నాయకులు ఈ ప్రాంత ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. వస్తాననిమన బతుకులు మారాలి అన్న మూసి ప్రక్షాళన కావాలన్నా ప్రజలంతా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ వైపు ప్రయాణించడం ద్వారానే ప్రక్షాళన జరుగుతుంది అని ఆయన అన్నారు. కేటీఆర్ ఉప్పల్లో కాదు పిలాయిపల్లి గ్రామంలో మూసి కాలుష్యం చూడు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉప్పల్లో మురుగునీరుని శుభ్రం చేసి కాలుష్యం ఏమీ లేదని చెబుతున్న కేటీఆర్ పిల్లాయిపల్లి గ్రామంలో వచ్చి చూడు మూసి కాలుష్యం అంటే తెలుస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేటీఆర్ కి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలమైన ప్రజా ప్రభుత్వ పాలనతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో ముందు ఉందని ఆయన అన్నారు అందులో భాగంగాన వందలాది గ్రామాలు ఇప్పటికే మూసి కాలుష్య బారిన పడి ప్రజల జీవితం రానురాను మరింత దుర్భరంగా మారుతున్న ఏ ప్రభుత్వం పట్టించుకోని నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళన దయంగా నడుము కట్టడం ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషించారని ఆయన అన్నారు. కానీ ఓర్చుకోలేని ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని బూటక మాటలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని ఆయన అన్నారు. పదేళ్ల కింద ఇదే బిఆర్ఎస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేస్తానని చెప్పి కనీసం పట్టించుకోకుండా ఈ ప్రాంత ప్రజలను కాలుష్య బారిన ముంచిన ఘనత కేసిఆర్ కేటీఆర్ కి దక్కుతుందని ఆయన విమర్శించారు, మిషన్ భగీరథ కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా కేవలం కేసీఆర్ కుటుంబం బాగుపడడానికి తప్ప ఇంతవరకు ఆ ప్రాజెక్టుల వల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆయన అన్నారు. 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంతానికి సంబంధించి కనీసం సాగునీటి కాలువలు కూడా పూర్తిస్థాయిలో పూర్తి చేయలేని బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు మూసి ప్రక్షాళన చేస్తుంటే అడ్డుపడడం ఊరుకునేదే లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఈ ప్రాంతం పూర్తిగా కాలుష్య బారిన పడి పండించుకునే గింజలు తినడానికి, ఈ ప్రాంతంలోని బోర్లు మీరు తాగడానికి, ఈ గాలి కూడా పీల్చుకోలేనంత కాలుష్య బారిన పడి పూర్తి రానున్న రోజుల్లో మనుషులు కూడా బతకలినంత దుర్భర పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రాంత ప్రజలు మూసి ప్రక్షాళన అడ్డుకట్టు వేసే నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇప్పటికే అధికారం పైన టిఆర్ఎస్ నాయకులు మూసికి అడ్డుకట్ట వేయాలని చూస్తే ప్రజలే ఈ ప్రాంతాల నుండి తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అందేసంజీవరెడ్డి, జిల్లా నాయకులు ప్రమోద్ కుమార్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్, పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ , జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి,అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పిఎసిఎస్ చైర్మన్ అందేలా లింగం యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బోదాసు చిన్న ఈదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్య అంజిరెడ్డి, కుక్క దానయ్య,నాయకులు పకీరు మల్లారెడ్డి, కొట్టం కరుణాకర్











రెడ్డి,ఉప్పునూతల వెంకటేశం, సామల నర్సిరెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, పడాల సతీష్ చారి, జక్కిలి కుమార్, గుండాల రాజారాం, గుడిసె భూషణ్, బి రెడ్డి సందీప్ రెడ్డి, సురపల్లి రమేష్, అంకం పాండు, ఏర్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

# నవంబర్ 3న బీసీ గర్జనను విజయవంతం చేయాలి

◆ గర్జన విజయవంతానికి గ్రామ గ్రామాన ప్రచారానికి రథాలు ప్రారంభం:బీసీ జేఏసీ నేతలు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 26:–** మిర్యాలగూడలో ఈ నెల 3న జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ దగ్గర ప్రచార రథాలు ప్రారంభించారు. ప్రచార రథాలు గ్రామ గ్రామాన బీసీల చైతన్య యాత్రగా బీసీలను ఒక దగ్గర తీసుకొచ్చే విధంగా ఈ రథాలు ఉపయోగపడతాయని బిసి జెఏసి నాయకులు అన్నారు. కో కన్వీనర్ టీ.అర్జున్ అధ్యక్షతన బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ కోల సైదులు ముదిరాజ్, తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జరగబోయే బీసీ గర్జన కార్యక్రమానికి ముఖ్య నాయకులు రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్నారన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీలకు దక్కాలని, బీసీలకు రాజ్యాధికారం దక్కాలని, చట్ట సభల్లో బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గర్జనకు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్న గౌడ్, మేకపోతుల నరేందర్ గౌడ్ తదితరులు రానున్నారన్నారు. కార్యక్రమంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారిన బీసీ సరైన న్యాయం జరుగట్లేదన్నారు. బీసీలను అన్ని పార్టీలు ఓట్లేసే వారుగానే చూస్తున్నాయన్నారు. బీసీలకు రాజ్యాధికారం బీసీలంత ఏకమై పోరాటం కొనసాగిస్తామన్నారు. వచ్చే నెల 3న జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, పి. శ్రీనివాస్ యాదవ్, సింగు రాంబాబు, సింగు కృష్ణ, మహేష్ గౌడ్, పున్న రాములు, ఈశ్వరచారి పాల్గొన్నారు.





## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ అందజేత





**తిరుమలగిరి, నవభూమి, అక్టోబర్ 26,** సూర్యాపేట జిల్లా: తిరుమలగిరి మండలంలోని హైస్కూల్లో లైన్ మంద పద్మా రెడ్డి జన్మదిన సందర్భంగా నైన్త్ క్లాస్ లో ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 1500 సెకండ్ వచ్చిన ఇద్దరు విద్యార్థినులకు 750 చొప్పున మరియు నైన్త్ క్లాస్ పిల్లలందరికీ సుమారుగా 70 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ దామర శ్రీనివాస్ మరియు స్కూలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేష్ కార్యదర్శి గణేష్ ట్రెజరర్ డాక్టర్ రమేష్ లైన్ జలగం రామచంద్రన్ గౌడ్ లైన్ మంద పద్మా రెడ్డి లైన్ కృష్ణమాచారి లైన్ అయిత శ్రీనివాస్ లైన్ గిరి గౌడ్ లయన్ సుందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 26** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం మరణించిన మృతుడు చెక్క యాదయ్య కుటుంబానికి కాంగ్రెస్ పట్టణ నాయకుడు కొయ్యడ శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం ప్రకటించగా అట్టి నగతుని వారి ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గవ్వల రాజేష్ ,జింకల కుమార్, తదితరులు ఉన్నారు.

## పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి

**భువనగిరి–నవభూమి**జిల్లాలో 21వ అఖిల భారత పశుగణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీ కె. హన్మంత్ జెండగే అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డా.వి. కృష్ణ, మండలాల పశు వైద్యాధికారులు డా. శ్రీకాంత్, డా. శివరామకృష్ణతో కలిసి కలెక్టర్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పశుగణన సర్వే నాలుగు నెలల పాటు ఉంటుందని వచ్చే ఏడాది ఫిబ్రవరి, 25 వరకూ కొన సాగుతుందనీ, శిక్షణ పొందిన 130 మంది ఎన్యూ మరేటర్లు జిల్లాలోని ఆరు మునిసిపాలతలు, (17) మండలాలలోని (421) గ్రామ పంచాయతీలు, వాటి శివారు గ్రామాలు అన్నింటిలోనూ, ఇల్లులు తిరిగి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఎందులు కుక్కలు, బాతులు, కోళ్ళు, గాడిదలు, గుర్రాలు మొదలైన వాటి సంఖ్య వివరాలు సేకరించి, మొబైల్ యాప్ ద్వారా అనేక్ లో పొందు పరుస్తారనీ చెప్పారు.నాణ్యమైన విద్య అందించాలి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా, వారి సామర్థ్యాలను, మేధస్సును మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలనీ యాదాద్రి భువనగిరి జిల్లాకలెక్టర్ హనుమంతు కే. జండగే అన్నారు. శనివారం రోజు అడ్డగూడూర్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# ప్రతినెల 30న పౌరహక్కుల దినోత్సవం జరపాలి

### కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు

**మిర్యాలగూడ అక్టోబర్ 26:–**ప్రతి నెల 30న జరిగే పౌర హక్కుల దినోత్సవాన్ని అశ్రద్ధ వహించకుండా జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో సబ్ కలెక్టర్ కు శనివారం వినతిపత్రం ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో అన్ని మండలాలలో గ్రామపంచాయతీలలో తహసిల్దార్, ఎస్ఐ సమావేశంలో పాల్గొని దళితులపై జరుగుతున్న దాడులను గ్రామంలో వివక్షత గుడిలోకి దళితుల ప్రదేశం దళితులపై జరిగే దాడులు మహిళలపై జరిగే అత్యాచారాలను, మహిళల పట్ల వివక్షతను అడిగి తెలుసుకోవాల్సిన బాధ్యత మండలంలో ఉన్న తహసిల్దార్, ఎస్ఐలకు ఉన్నదని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాలలో ఇంటికి కిరాయి కోసం అడిగితే కుల ప్రాతిపదికన అద్దెకు ఇస్తున్నారని, దళితలం, ఎస్సీ కులమని చెబితే మేము దళితులమని చెబితే ఇల్లు కిరాయికి ఇచ్చే పరిస్థితి లేదు, దళితుల పట్ల వివక్షత విపరీతంగా ఉన్నదన్నారు.కొన్ని గ్రామీణ ప్రాంతాలలో గుడిలోకి దళితులు రానివ్వని పరిస్థితులు గ్రామాల్లో ఉన్నాయని అలాగే రచ్చబండ దగ్గర గాని దేవుని గుడిలో కానీ వివిధ రూపాలలో దళితుల పట్ల వివక్షత కనిపిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఇప్పటికి దళితులపై దాడులు ఆగడం లేదని దళితుల పట్ల వివక్షత చూపిస్తున్నారని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం పట్ల గౌరవం ఉందని చెప్పి దళితులను వివక్షకు గురిచేయడమే కాకుండా, అనేక రూపాల్లో అవమాన పరుస్తున్నారని, దళితులో చదువుకొని కొంత మంచి స్థానాల్లో ఉన్న అక్కడ అన్నపై ఆధారాలతో వివక్ష తప్పట్లేదని, భారతదేశంలో ఆవు మూత్రానుకున్న విలువ మానవ సమాజంలో మానవుడైన దళితులకు లేదన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య బొంగరాల వెంకటయ్య బొల్లంపల్లి పాపారావు, దైవ, జనార్ధన్, అచ్చాలు పాల్గొన్నారు



# ధర్మయుద్ధ సదస్సును విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ,మండల కన్వీనర్ పాముకుంట్ల బసవయ్య కోరారు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 26** మండలంలోని జూలూరు గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు విచ్చేసి సమావేశంలో పాల్గొనాలి సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ లో కాంగ్రెస్ ప్రభుత్వ మాట తప్పిందని వారు అన్నారు. ఇచ్చిన మాట ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ మరోసారి మాదిగల ఐక్యత చాటేందుకు ధర్మ యుద్ధ మహా సదస్సు నల్గొండ లో ఈనెల 29న నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వ్యాఖరి రేణుకా నర్సింగరావు, జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కోతులారం యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాముకుంట్ల సంజీవ ,పాముకుంట్ల సాయికృష్ణ ,నురగూరు బాలకృష్ణ ,సందని పరమేష్ ,మూటపురం అనిల్ ,దాసరి అజయ్, దాసరి ఉదయ్ ,దాసరి శశాంక్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించిన ఎసీసీ,ఐరన్ రేకుల షెడ్డు

### తొలగించాలని మున్సిపల్ కమిషనర్ తుది నోటీసు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 26:-** మిర్యాలగూడ పట్టణంలో నడి బొడ్డున ఉన్న అక్రమ, అనుమతి లేని ఫుట్ వేర్ షాపు నిర్మాణాన్ని 15 రోజుల్లో తొలగించాలని లేకుంటే చట్టపర చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ శనివారం జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. సర్వే నంబర్ 992లో ఎసిసి, ఐరన్ రేకులతో అనుమతి లేకుండా, అక్రమంగా నిర్మించిన చెప్పుల దుకాణం అద్దెకు ఇచ్చిన భూ భాగస్వాములకు దుకాణం నిర్వహిస్తున్న వారికి ఈ నెల 19న నోటీసులు మున్సిపల్ అధికారులు అందజేశారు. 7 రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. దుకాణం ముందు నోటీసు అంటించారు. అయితే సరైన సమాధానం రాలేదని అందుకే తుది నోటీసు ఇచ్చామని కమిషనర్ అన్నారు.



సంతృప్తికర సమాధానం ఇవ్వకుంటే దుకాణంపై తుది నోటీసు ఇచ్చామని కమిషనర్ అన్నారు. నోటీసు అందిన 15 రోజుల్లో అనుమతి లేని, అక్రమ నిర్మాణం తొలగించకుంటే ఈ తుది నోటీసుకు స్పందించకుంటే సెక్షన్ 178 మున్సిపల్ యాక్టు 2019 కింద ఎలాంటి నోటీసు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు. నోటీసులను భూమి భాగస్వాములు మున్సిపల్ కౌన్సిలర్ ఉదయ భాస్కర్, జి. సైదిరెడ్డిలకు అందజేశామని తెలిపారు. భూమి రెవిన్యూ అధికారులు చూస్తారని తమ సబ్జెక్టు కాదని ఆయన అన్నారు.

# రక్తదానానికి యువత ముందుకు రావడం.అభినందనీయం

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్









**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 26:-** ప్రాణాపాయ స్థితి, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ అన్నారు. పోలీస్ అమరులవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎంవిఆర్ ఫంక్షన్ హాలులో శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానంతో ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు.

డిఎస్పి కె.రాజశేఖర్ రాజు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, పట్టణ పరిధిలోని యువత శిబిరంలో రక్తదానం చేసినట్లు తెలిపారు. నల్లగొండ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో మొత్తం 106 మంది రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి రక్త దానం చేసి అమరులకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ వన్, టూ టౌన్ సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున, మిర్యాలగూడ రూరల్, హాలియా, నాగార్జునసాగర్ సిఐలు కె.వీరబాబు, సీఐ జనార్ధన్, బీసన్న, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పశుగణనకు రైతులు సహకరించాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 26:-**పశుసంవర్ధక శాఖ మిర్యాలగూడ డివిజన్ లో 21వ అఖిలభారత పశుగణన ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి పశువులు, జీవాలు డేటా సేకరించి లైవ్ స్టాక్ సెన్సెస్ యాప్ లో ఆన్లైన్ చేయడం జరుగుతుందని, రైతులందరూ పశువుల సమగ్ర సమాచారాన్ని అందించి సహకరించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శనివారం పశు గణన పోస్టర్లను ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ పశుసంవార్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు,తుంగపాడు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, ఆలగడప డాక్టర్ నాయిని దుర్గారమాదేవి దామరచర్ల డాక్టర్ సందీప్, కొండ్రపోలు డాక్టర్ స్వప్న, అడవిదేవులపల్లి డాక్టర్ మేఘ్యనాయక్, పశు వైద్య జెవిఓ జానీ పాషా, విఏలు అసిము, శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి పాల్గొన్నారు

# బంగరుగడ్డలో కోలాట ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 26:-** మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ 31వ వార్డులో నిర్వహించిన కోలాట ప్రదర్శన కార్యక్రమాన్ని శనివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ఆర్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మహిళల కోలాట ప్రదర్శన వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలాటాలు ఆడటం వలన ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందని అన్నారు. కోలాట ప్రదర్శన చేసిన మహిళలందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎస్కే జావేద్, దేశిధి శేఖర్ రెడ్డి, సక్కుబాయి, నాయకులు బాలు, గిరిధర్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..